# ఆయన కాలమాన పట్టిక భూమిమీద క్రీస్తు దైవత్వాన్ని ప్రతిఫలింపజేస్తుంది

దేవుని కుమారుడుగా, యేసు తన దేవత్వాన్ని పూర్తిగా ఎరిగినవాడైయున్నాడు. చిన్ననాటనుండి దేవునికి యిష్టుడుగా (మెస్సీయాగా) ఉన్నట్టు ఆయనకు తెలుసు. వ్యక్తిగతమైన తన పరిచర్య యొక్క "కాలమాన పట్టికలో" ఈ రెండు వాస్తవాలను యేసు బయలుపరచుతూ ఉన్నట్టు గోచరిస్తుంది. అది అంత తేలికైన పని కాదు. తమ గుర్తింపును మరియు స్థానాన్ని యేసు పూర్తిగా గుప్తం చేయలేకపోగా, వాటి ప్రాముఖ్యతను గూర్చిన లోక జిజ్ఞాసను తన వశంలో ఉంచుకున్నాడు. యేసు దీనిని ఎలా జరిగించాడో రెండు ప్రాముఖ్యమైన మార్గాలను పరిశీలించి చూద్దాం.

## తన గుర్తింపును యేసు ఎలా మరుగుపరచాడు

మొదటిగా, తన గుర్తింపును తెలియకుండ యితరులనుండి దాచడం ద్వారా యేసు దానిని తన క్రిందనే ఉంచుకొనజూచాడు. యేసు సూచక క్రియలను చేసినప్పుడు (semeia), "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" అని యోహాను చెప్పాడు (యోహాను 20:31). ఏదియెలాగున్నా, యోహాను సువార్తలోని తొలి సూచక క్రియ ఆయన తల్లి అడిగిన తరువాతనే యేసు చేశాడు. ఎందువలన? ఎందుకంటె ఆయన "గడియ" యింకను రాలేదు (యోహాను 2:4). ప్రకృతికి అతీతమైన తన శక్తిని ప్రదర్శించడంలో యేసు జాగ్రత్తగా ఉండడానికి పలు కారణాలున్నాయి: (1) తన శక్తి దేవుని శక్తిగా చూపించబడనవసరంలేదని ఆయనకు తెలుసు (మత్తయి 12:24). (2) ఆయనయందలి విశ్వాసము "అద్భుతములు మహాత్కార్యములు సూచక క్రియల" మీద ఆధారపడేది (అపో. 2:22), అంతమాత్రమే చాలదని ఆయనకు తెలుసు.[1] (3) "అబద్ధపు క్రీస్తులును, అబద్ధపు ప్రవక్తలును" "గొప్ప సూచక క్రియలను మహాత్కార్యములను" మోసపరచడానికి బలమైన సాధనములుగా ఉపయోగించుకొంటారని యేసుకు తెలియును (మత్తయి 24:24, 25). (4) తన రాజ్యానికి పునాది వేయడానికిగాను తన కాలమాన పట్టికకు ముందుగా జనులను ఆయన త్వరపెట్ట దలచలేదు.

తరచుగా యేసు సూచక క్రియలను ఉపయోగించుకున్నాడు. ఆయన అలా

చేయకుండ ఉండియున్నట్టయితే, కథా నాయకత్వం లేనివాడని మనం చెప్పియుండే వారమేమో. ఆ మహత్కార్యాన్ని ప్రత్యేకించి ఎవరికి చెప్పవద్దని (రహస్యంగా ఉంచుమని) ఆయన చెప్పినా, అనేక పర్యాయములు ఆయనలోని కరుణ ఆ కార్యం చేయించేది[2] (మత్తయి 8:3, 4; 9:27-30). కొన్ని సార్లయితే, ఆ మహత్కార్యాలు తన మహిమను తన తండ్రి మహిమను ప్రదర్శించడానికి వినియోగింపబడేవి (యోహాను 2:11; 11:1-4, 38-44). ఏదియెలాగున్నా, రాజకీయమైన పరిణామాలను తప్పించడానికి లేదా యుక్తకాలానికి ముందు తన ప్రకృతికి అతీతమైన శక్తిని మరియు మెస్సీయా అంతస్థును ప్రకటించబడకుండ ఆయన తప్పించాడన్నది వాస్తవం (మార్కు 8:29, 30; యోహాను 1:48-51).

## తన గుర్తింపును యేసు ఎలా బయలుపరచాడు

రెండవది, తన సొంత "కాలమాన పట్టిక" ననుసరించి తన గుర్తింపును బయలు పరచడంవలన, తన సంపూర్ణ గుర్తింపును బయటకు కనుపరచుటను అదుపులో ఉంచు కొనడానికి యేసు ప్రయత్నించాడు. తనను గూర్చి చెప్పుకొనడంలో ఆయనకు ప్రియమైన వర్ణన "మనుష్యకుమారుడు" అనేది. విశేషంగా, సువార్త రచనల్లో, ఆయనను గూర్చి ఈ పద ప్రయోగం ఎవరిచేతను చేయబడలేదు. ఆ ప్రయోగం యేసుకు సంబోధింపబడిన ఒకే సమయం, తన సొంత ప్రతిపాదనను అక్రమకారులు తన ముఖంపై విసరినప్పుడు మాత్రమే: "మనుష్యకుమారుడు పైకెత్తబడవలెనని నీవు చెప్పుచున్న సంగతి ఏమిటి? మనుష్యకుమారుడగు ఈయన ఎవరని ఆయననడిగిరి" (యోహాను 12:34బి).

మనుష్యకుమారుడని యేసు తన్నుగూర్చి చెప్పుకున్నాడన్నది అసలు సమస్య కాదు. సమాంతరాలను నిర్లక్ష్యపెట్టి, నాలుగు సువార్త రచనలలోను ఆయన ఈ వర్ణనను ఎనభైసార్లు వినియోగించినట్టుంది. సమాంతరాలను లేక ఉపమానాలను లెక్కలోనికి తీసికొన్నా, ఏకైక వాస్తవాన్ని నిలదీస్తుంది. అదేమంటే, యేసు ఆ బిరుదుతో తన్ను తాను గుర్తింప చేసికొనడం మాత్రమేగాక, తన పరిచర్య అంతటిలో "మనుష్య కుమారుడు" గా తన్ను తాను ఆక్రమించుకున్నాడు.[3]

వాస్తవంగా "మనుష్యకుమారుడుగా" యేసు తన పాత్రను ఎలా పరికల్పించుకున్నాడో మనం గమనించుదాం:

1. "మనుష్యకుమారుడు" బాధలననుభవించాడు (మత్తయి 8:20; లూకా 9:58).
2. ఆయన దాసుడైయున్నాడు (మత్తయి 20:28; మార్కు 10:45).
3. జనులతో ఆయన తన్ను తాను గుర్తింపజేసికొన్నాడు (మత్తయి 11:19; లూకా 6:22; 7:34; యోహాను 9:35).
4. "తన మనుష్యకుమారుని" పాత్రకు జనుల యొక్క స్పందనను ఆయన యిష్టపడ్డాడు (మత్తయి 16:13).

5. ఆయన అప్పగింపబడ్డాడు (మత్తయి 17:22; 20:18; 26:24, 45; మార్కు 9:31; 10:33; 14:21, 41; లూకా 9:44; 22:48; 24:7ఎ).
6. ఆయన శ్రమపడ్డాడు (మత్తయి 17:12; 26:2; మార్కు 8:31; 9:12; లూకా 9:22).
7. ఆయన సిలువ వేయబడ్డాడు (లూకా 24:7బి; యోహాను 3:14; 8:28; 12:24).
8. మృతులలోనుండి ఆయన లేచాడు (మత్తయి 12:40; 17:9; మార్కు 9:9; లూకా 11:30; 24:7సి).
9. ఆయన బయలుపరచబడ్డాడు (లూకా 17:30).
10. ఆయన తిరిగి రానున్నాడు (మత్తయి 10:23; 16:27; 24:27, 30, 37, 39, 44; 25:31; 26:64బి; మార్కు 13:26; లూకా 12:40; 17:24; 18:8; 21:27న; యోహాను 3:13).
11. ఆయన తీర్పు తీర్చును (మత్తయి 25:31-46; మార్కు 8:38; లూకా 9:26; 12:8, 9; 17:26; 21:36).
12. ఆయనకు ఒక రాజ్యముంది (మత్తయి 16:28; 19:28).
13. ఆయన ఆరోహణమౌతారు (యోహాను 6:62).
14. ఆయన పరిపాలిస్తాడు (మత్తయి 26:64ఎ; మార్కు 14:62; లూకా 22:69).
15. పాత చట్టము కంటె ఆయన శ్రేష్ఠుడు (మత్తయి 12:8; మార్కు 2:28; లూకా 6:5).
16. ఆయన దేవదూతలకంటె శ్రేష్ఠుడు (మత్తయి 13:41).
17. ఆయన మహిమపరచబడ్డాడు (యోహాను 1:51; 13:31).
18. ఆయన పాపములను క్షమించును (మత్తయి 12:32; మార్కు 2:10; లూకా 5:24; 12:10).
19. ఆయన అధికారంగలవాడు (మత్తయి 9:6; యోహాను 5:27).
20. ఆయన లేఖనాలను నెరవేర్చాడు (మత్తయి 26:24; మార్కు 14:21ఎ; లూకా18:31).
21. ఆయన జీవ ప్రధాత (యోహాను 6:27, 53-56).
22. ఆయన రక్షిస్తాడు (లూకా 19:10).
23. ఆయనకు "కాలమాన పట్టిక" ఉంది (మార్కు 14:41; యోహాను 12:23).

దేవుని కుమారుడు "మనుష్యకుమారుడని" తన్ను తాను వరుసగా వర్ణించుకొనడం దాదాపుగా పరస్పర విరుద్ధంగా ఉన్నట్టును విరోధ భావాన్ని సూచించేదిగాను కన్పిస్తుంది. ఆయన అలా ఎందుకు చేశాడు? ఆయన నిజమైన గుర్తింపును బయలుపరచుతూ దాచి

పెట్టడం చాలా రమ్యమైనదియు, చాతుర్యమైన మార్గమునైయుంది. తన భూ నివాస పరిచర్య కాలాలలో ఆయన నిజమైన స్వభావాన్ని మరియు గుర్తింపును బయటికి అగుపడకుండ ఉంచుకొనడానికి గాను, ఇది ఆయనకు ఒక విధానంగా పని చేసింది. ఆయనకు తన "కాలమాన పట్టిక" ప్రాముఖ్యం. బోధకుడుగాను, యజమానుడుగాను, ఉపదేశకుడుగాను ఆయన తన కాలమాన పట్టికను బాగుగా ఎరిగినవాడైయున్నాడు. ఉదాహరణకు, ఆయన బోధించడంలో ఉపమానాలను ఉపయోగించడం ప్రధానమైన పద్ధతి. బోధింపబడిన సత్యాన్ని బయలుపరచడానికిగాని, దాచియుంచడానికిగాని ఈ పద్ధతి బహు ప్రయోజన కరమైనదిగా ఉంది.[4] అదే కారణం నిమిత్తం ఆయన యితర అలంకారిక భాషను కూడా వినియోగించాడు. సరియైన సమయంలో స్పష్టమైన (భాషలో) మాటల్లో ఆయన సత్యాన్ని బయలుపరచుతాననే వాగ్దనంతోపాటు ఈ విధానాన్ని అనుసరించాడు.[5]

నీకు యిష్టమైతే, ఆయన నరావతారం సహితం ఒక బహిర్గతం చేయబడని సత్యమైయుంది. దేవుని ముఖాన్ని నేరుగా చూచి ఎవడు బ్రతుకగలడు?[6] యేసు శరీరం ధరించిన దేవుడు; శరీరమనే ఈ తెరనుబట్టి, ఒక మానవ జీవి ఆయన తట్టు తేరిచూచి, "నా ప్రభువా నా దేవా" అని అనగలిగాడు (యోహాను 20:28). శరీరమనే ముసుగు ద్వారా దేవత్వము మన వద్దకు వచ్చినప్పుడు, దేవుని గొప్పదైన ప్రేమ, కనికరము, కృప అనేవి యేసు శరీరము పొడువబడి[7] కల్వరిలో ఆయన తన రక్తాన్ని చిందించినప్పుడు[8] ఆ ముసుగే మహిమోన్నతమైన ప్రత్యక్షతగా మారింది.

"కుమారుడైన దేవుడు" తన సంపూర్ణమైన గుర్తింపును, తన పాత్రను గూర్చిన గ్రహింపును, ప్రజల గ్రహింపు పరిణామం చెందుతూ వచ్చేవరకు శ్రద్ధగా అదుపులో పెడుతూ వచ్చాడు.

---

సూచనలు

[1]యోహాను 2:11, 23, 24; 6:14, 15, 60–71; మత్తయి 12:38, 39; మొదలైనవి. [2]మత్తయి 20:34; మార్కు 5:19; లూకా 7:11–15. [3]క్లుప్త చర్చ సి. ఎస్, మాన్, మార్కు, లంగరు బైబిలు, వాల్యూమ్, 27 (Garden City, N.Y.: డబుల్‌డే, 1986), 106–14. [4]మత్తయి 13:10–13, 34, 35; మార్కు 4:10:12, 33, 34; లూకా 8:10. [5]యోహాను 10:6; 16:25, 29, 30. *Paroimia* = రూపకాలంకారం, అలంకారమైన, సామెత, ఉపమానము. పలురకాల తర్జుమాలను చూడు. [6]నిర్గమ. 33:20; యోహాను 1:18; 6:46; 1 తిమోతి 6:15, 16; 1 యోహాను 4:12ఎ. [7]"యేసు యొక్క శరీరమను తెర" చీల్చబడినప్పుడు, భౌతికంగా దేవాలయపు తెర గుర్తుగా చినిగిపోయింది (మత్తయి 27:51; మార్కు 15:38; లూకా 23:45). [8]"మన ప్రభువు యొక్క మానవ జీవితం తెరగా అలంకారంగా మన రచయిత చూచాడు …" (F. F. Bruce, *The Epistle to the Hebrews* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964], 249).

## "మనుష్య కుమారుడు"

యేసు యొక్క మానవత్వానికి గురుతుగా "మనుష్యకుమారుడు" అనే ప్రయోగం చేయబడిందని మనం ఆలోచించవచ్చు. ఏదియెలాగున్నా, ప్రభువు జీవించిన కాలంలో మనం కూడా ఉండియున్నట్టయితే, ఆ ప్రయోగము విరుద్ధమైన ఫలితాన్ని కలిగియుండేదే. "పరలోక సంబంధమైన వ్యక్తిగా" ఆ పద ప్రయోగము యేసును వెంటనే గుర్తించి యుండేదే. ఎందువలన? ఎందుకంటే, యేసు అపొకలిప్టిక్ కాలంలో జీవించాడు. సంపూర్ణ కొల ప్రమాణంలో మనం అపొకలిప్టిసిజమ్‌ను[1] పరిశోధన చేయలేనివారమైయుండగా, – "మనుష్యకుమారుడు" అని యేసు తన్ను తాను ప్రియంగా వర్ణించుకునేదాన్ని మనం గ్రహించడానికిగాను కొన్ని వివరణలతోకూడిన వ్యాఖ్యానాలు సహాయపడగలవు.

క్రీ.పూ. 200నుండి రమారమి క్రీ.శ. 100వరకుగల ప్రపంచం యూదులు "తట్టుకుని పడే" లోకంగా రూపొందింది. ఈ శతాబ్దాలకు ముందుగా, ఆపద వెంట ఆపదను యూదులు అనుభవించారు. క్రీ.పూ. 721లో, ఇశ్రాయేలు రాజ్యము అష్షూరీయుల చేతిలో పడిపోయింది. క్రీ.శ. 606నుండి 586వరకు, యూదా రాజ్యము జయింపబడి, ప్రజలు బబులోను చెరకు కొనిపోబడినవారై, వారి దేవాలయమును, వారి ప్రియమైన యెరూషలేము పట్టణమును సంపూర్తిగా నాశనం చేయబడ్డాయి. క్రీ.పూ. 539లో పారసీకులు బబులోనీయులను జయించి, అనంతరం కొద్దికాలంలోనే యూదులను తమ స్వదేశానికి వెళ్ల సమ్మతించారు. అక్కడ వారు గ్రీకుల యొక్కయు, సిరియనుల యొక్కయు, ఐగుప్తీయుల యొక్కయు, రోమీయుల ఆధిపత్యం యొక్కయు కఠినమైన దెబ్బలను అనుభవించారు. వారు దేవాలయాన్ని తిరిగి కట్టినా (క్రీ.శ. 515), కొద్దికాలం సిరియనుల ఏలుబడినుండి స్వాతంత్ర్యం పొందినా (క్రీ.పూ. 165–63), రోమా ఆధిపత్యం క్రింద, వారు క్రీ.శ. 63నుండి, శతాబ్దాలుగా నిలిచిపోయారు. వారి రెండవ దేవాలయాన్ని రోమీయులు క్రీ.శ. 70లో నాశనం చేశారు.

దీర్ఘకాలంగా చరిత్ర క్రమం యొక్క పతనం యూదులలో వ్యాకులతయు, దిగులును తరాలవరకు కొనసాగింది. వారి జాతీయ నిరీక్షణ కలతపడింది. ప్రవచనపు లేఖనాల్లో వారు కనుగొన్న వాగ్దానాలను తిరిగి వ్యాఖ్యానించవలసిన అవసరత ఏర్పడింది. అనేకులకు, వాటిని తిరిగి వ్యాఖ్యానించడమా లేక నిరీక్షణను కోల్పోవడమా అన్నట్టు పరిస్థితులు ఏర్పడ్డాయి. వాగ్దానం చేయబడిన వారి రాజ్యమెక్కడ? వాగ్దానం చేయబడిన వారి మెస్సీయా ఎక్కడ? ఘనమైన పునరుద్ధరణకు వాగ్దానాల సంగతి మరియు దేవునిచే ఏర్పరచబడిన మెస్సీయా యొక్క ఏలుబడి సంగతి ఏమిటి?[2]

వేదనామయమైన ఈ స్థితిలోనుండి, నిరాశతోకూడిన దేవుని ప్రజలకు ఆశాజనకమైన అపొకలిప్టిక్ సాహిత్యం వెలుపలికి వచ్చింది. నిరీక్షణతోకూడిన ఈ సందేశం విస్తారమైనదిగాను, అలంకార భాషలోను సహజంగా ఉంచబడింది. ఈ రచనయంతటిలో ఎక్కువ భాగానికి, మానవ జాతియొక్క దుష్టత్వాన్ని బట్టి దేవుడు చరిత్రను విడిచిపెట్టాడని, అయినా దేవుడు యింకా చరిత్రను తన స్వాధీనంలోనే ఉంచుకున్నాడన్న నమ్మిక అధారంగా ఉంది. దేవుడు లోకాన్ని జయిస్తాడు; నీతిమంతులు స్థిరపరచబడతారు, దేవుని ఏలుబడి

(రాజ్యము) వర్ధిల్లుతుంది, అది కాలపు హద్దులోనేగాని లేదా చరిత్ర అనంతరపు రాజ్యం లోనేగాని, లేఖనాల్లోని వాగ్దానాలు నేడుకూడా – అయితే "నూతన" మార్గంలో నిజం కావాలని యింకను ఎదురు చూడబడుతున్నాయి.[3]

ఇట్టి సందర్భంలో, "మనుష్యకుమారుడు" అనేది ప్రకాశనీయమైన ప్రాధాన్యతతో కొనిపోబడింది. "పరలోక సంబంధమైన ఆరంభంగా" అది సూచింపబడింది. దానియేలు 7నుండి 12 అధ్యాయాలవరకుగల అపొకలిప్టిక్ భాగమందు "మహా వృద్ధుని" సముఖమందు "మనుష్యకుమారుడు" ఉన్నట్టు సూచింపబడింది. "ఎన్నటికి లయముకాని" రాజ్యము ఆయన కియ్యబడింది (7:14). లోక రాజ్యాలకు భిన్నంగా, "మహోన్నతుని పరిశుద్ధులే రాజ్యాధికారము నొందుదురు; వారు యుగయుగములు యుగయుగాంతములవరకు రాజ్యమేలుదురు"[4] (18 వ.). "మనుష్యకుమారుని" రాకద్వారా "మహా వృద్ధుడు" (దేవుడు) వారి పక్షంగా మానవ చరిత్రలో జోక్యం కలిగించుకుంటాడని యూదులు అపొకలిప్టిక్ నిరీక్షణను ఆధారం చేసికొన్నారు. ఆయన వారిని స్థిరపరుస్తాడని; ఆయన ఏలుబడి చేస్తాడని, మరియు వారు రాజ్యాన్ని స్వతంత్రించుకొంటారని (వారు నిరీక్షణ పెట్టుకున్నారు).

పాత నిబంధన వర్ణనలో "మనుష్యకుమారుడు"గా వాగ్దానం చేయబడినవాడు నజరేయుడగు యేసేనని నిస్సందేహంగా ఆది క్రైస్తవులు కడకు చూడగలిగారు. అంటే, ఆయన పరలోక సంబంధి; ఆయన దేవుడు అని వారాయనను గుర్తించారు. ఆయన సొలొమోనువంటి దేవుని కుమారుడు గాని (2 సమూ. 7:14), లేక ఇశ్రాయేలు వంటివాడు గాని (నిర్గమ. 4:22, 23) కాదు. మనుష్యకుమారుడుగా ఆయన కీర్తన. 8:4–6 యొక్కయు (హెబ్రీ. 2:5–11; 1 కొరింథీ. 15:27; ఎఫెసీ. 1:22లను కూడా చూడు) యెషయా 7:14 యొక్కయు నెరవేర్చియున్నాడు (మత్తయి 1:22, 23ను చూడు). ఆయన నిజానికి అపొకలిప్టిక్ విజేత, దైవికమైనవాడైయున్నాడు. "మొదటివాడు కడపటి"వాడు జీవించువాడై యున్నట్టు తన మహిమయొక్క ఔన్నత్యంలో ఆయన చూపించబడ్డాడు (ప్రకటన 1:12–18).

వారి కలలకు, నిరీక్షణకు దీర్ఘకాలం ఎదురు చూచిన వాటి నెరవేర్పుగా అవతరించిన యేసు "మనుష్యకుమారుడు" అనే ప్రయోగం తనకు వర్తింపజేసికొంటే, ఆయన మాటలు విన్న జనులు అప్పుడు ఎందుకు ఆయనను అంగీకరించలేదు? ఆయన నరావతారాన్నిబట్టి. యూదుల అపొకలిప్టిస్ట్‌లు హెబ్రీ లేఖనాలకు తమ సొంత వ్యాఖ్యానాలను చెప్పి వారి ఆలోచనలను మరో దృష్టికి మళ్లించారు. వారి వ్యాఖ్యానముననుసరించి, వారి కష్టాలకు పరిష్కారం కాలాంతానికి ముందుగాని వెనుక గాని వ్యక్తిగతమైన దేవుని జోక్యంకంటె తక్కువైనది ఎంత మాత్రమును కాదు. పాత క్రమమంతా పడిపోతుంది. దేవుని యొక్క అపొకలిప్టిక్ ఏలుబడి మహిమాయుక్తంగా వారు సమకూర్చబడడానికి హామి యిస్తుందని. ఈ మహిమకు మనుష్యకుమారుడు ఆధారమవుతాడు.

కేవలం ఒక మానవ మాత్రుడు అలాటి ఎదురు చూపులను నెరవేర్చలేడు. చరిత్రను, వాస్తవికతను మార్చి, ఒక యుగాన్ని ముగించి మరొక యుగాన్ని ఒక మర్త్యుడు అమలులోనికి తేలేడు! శరీరధారిగానున్న యేసు వారి అపొకలిప్టిక్ దృశ్యానికి లేక దృష్టికి సరిపోలేదు. తాను "మనుష్యకుమారుడై" ఉన్నట్టు తరచుగా చెప్పుకొంటున్నా, ఆయన

మానవత్వం, ఆయన దేవత్వాన్ని మరుగు చేసింది. దేవుని రాజ్యము సమీపమైయుందని పలుమారులు నొక్క పలికినా, అపొకలిప్టిక్ మహిమ, వైభవం అనే వాటికి సంబంధించినది ఏదియు సూచింపబడినట్టు జనులు చూడలేదు. వారి విమోచన యొక్క దృష్టి, మరియు మహిమకు వారు పునరుద్ధరింపబడడంలో "శరీరమందున్న దేవున్ని" పరిగణించలేదు.

నియమింపబడిన "కాలమాన పట్టిక" ననుసరించి ఆయన గుర్తింపు మరియు కర్తవ్యమును యేసు యొక్క పరిచర్య విశదపరచింది. మరో అద్భుతాలు చేసేవాడిలా తన అద్భుతాలు ఉండకుండేలా యేసు జాగ్రత్త వహించాడు. అబద్ధపు క్రీస్తు అనే ముద్ర వేయబడకుండేలా మెస్సీయాగా తన గుర్తింపును జాగ్రత్తగా బయలుపరచుకున్నాడు (మార్కు 13:21-23). వారి మనుష్యకుమారుని పాత్రను నెరవేర్చినట్టు అపొకలిప్టిస్ట్‌లు ఆయనను ఎన్నడు చూడలేరని ఎరిగినవాడై "మనుష్యకుమారుడు" అనే ప్రయోగాన్ని ఆయన ఉపయోగించాడు. తన పరిచర్యలో పరోక్ష పద్ధతిని ఆయన ఎందుకు ఉపయోగించాడు? పతనానంతరం దేవుడు మానవాళిని నేరుగా సంధించలేదు లేక ఎదుర్కోలేదు.

> శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి (దేవుడు) రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు. సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రమే వసించుచు అమరత్వము గలవాడైయున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు, ఎవడును చూడనేరడు (1 తిమోతి 6:15బి, 16ఎ).

"సమీపింపరాని తేజస్సులో" నివసించే దేవుడు, పాపపు స్థితిలోని మానవ జాతిని నేరుగా సమీపించినట్లయితే, దాని ఫలితం వినాశనకరంగా ఉండేది. అందువలన, శరీరంతో ముసుకు వేయబడినవాడై, దేవుడుగా యేసు శరీరధారిగా అవతరించాడు. ఈ విధంగా, అధికమైన కాంతియొక్క ప్రకాశముచేతను శక్తిచేతను వారిని దహించి వేయకుండేలా, "నశించిన దానిని ఆయన వెదకి రక్షించ" గలడు. దేవుడు "సమీపింపరాని వెలుగులో" నివసించేవాడంటే, పాపభరితమైన మన ఎదుటికి - ముసుకులేని, పవిత్రమైన ఆయన పరిశుద్ధత రాదని దాని భావం కాదా? ఏదియెలాగున్నా, ఆయన మన మధ్యనున్నాడు! "దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచు"కొంటున్నాడు ... (2 కొరింథీ. 5:19).

ఊపిరి బిగపట్టేటంత సత్యాన్ని వెలుగులోనికి తెచ్చుటలో, యేసు వివేకాన్ని ఉపయోగించాడు. ఆయన మెస్సీయా అంతస్థును నొక్క ప్రయత్నించ లేదు - అయితే తాను దేవుని మెస్సీయా అయ్యున్నట్టు అంగీకరించాడు (యోహాను 4:25, 26). సూచక క్రియలను, అద్భుతాలను చూడాలని ఉల్లాసంగా కోరినవారికి ఆయన తన్ను అప్పగించు కోలేదు - కాని తన మెస్సీయా స్థానాన్ని స్థాపించుకొనదానికి చిత్రింపబడిన అద్భుతాలను ఆయన జరిగించాడు సుమీ (లూకా 7:11-17; యోహాను 20:30, 31). తన సమకాలికులు అపొకలిప్టిక్ ఎదురు చూపులకు ఆయన సరిపోలేదు, కాని ఆయన "మనుష్యకుమారుడై" ఉన్నట్టు ఉపదేశం మాత్రం చేశాడు (125వ పేజీలో గుణ లక్షణాల

జాబితా చూడు). అపోకలిప్టిస్ట్లవలె దేవుని రాజ్యము లోకాంతపు సంఘటనగా ఆయన బోధించలేదు కాని, రాజ్యము యొక్క సామీప్యతను గూర్చియు, తన తరంలోనే అది వస్తున్న వాస్తవాన్ని గూర్చియు ఆయన ప్రకటించాడు (మార్కు 1:14, 15; 9:1). ఈలాగున, "మేము ఏ విధంగాను యేసును అపొకలిప్టిక్ వెలుగులో వ్యాఖ్యానించము గాని, అపొకలిప్టిక్‌ను యేసు యొక్క వెలుగులో వ్యాఖ్యానిస్తాం."[5]

సూచనలు

[1]Cf. James E. Priest, "Contemporary Apocalyptic Scholarship and the Revelation" in *Johannine Studies: Essays in Honor of Frank Pack*, ed. James E. Priest (Malibu, Calif.: Pepperdine University Press, 1989), 182-204. [2]Cf. John J. Collins, *The Scepter and the Star: The Messiahs of the Dead Sea Scrolls and Other Ancient Literature,* The Anchor Bible Reference Library, gen. ed. David Noel Freedman (New York: Doubleday, 1995), 204-9. This work features a careful analysis of the many and diverse messianic views among the Jews found in the literature on the subject, both before and after Jesus' birth. Of special interest is "Jesus and the Davidic Messiah." [3]E. Isaac, "1 (Ethiopic Apocalypse of) ENOCH" in *The Old Testament Pseudepigrapha,* vol. 1, *Apocalyptic Literature and Testaments,* ed. James H. Charlesworth (Garden City, N.Y.: Doubleday, 1983). See Chapters 46, 62, 63, 69-71 for examples of the "Son of Man" executing judgment on the wicked, vindicating the righteous, and delivering them into exalted and glorious peace. [4]Cf. Daniel 7 for the complete context. [5]G. Ebeling, "The Beginnings of Christian Theology," in *Apocalypticism,* ed. R. W. Funk, *Journal for Theology and the Church* (New York: n.p., 1969), quoted in D. S. Russell, *Apocalyptic: Ancient and Modern* (Philadelphia: Fortress, 1979), 51.